


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 01 | శుక్రవారం 03-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## పుస్తక పఠనంతో నిలబడే
# ధైర్యం వచ్చింది

### ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

**- విజయవాడలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన పవన్**

**- పివిపై రాసిన పుస్తకావిష్కరణ చేసిన డిప్యూటి సిఎం**



**విజయవాడ,జనవరి2:** తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 35వ పుస్తక మహోత్సవాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సాహితీ వేత్తగా, రచయితగా మహోన్నతులు అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. పీవీ గురించి మాట్లాడే అంత జ్ఞానం తనకు లేదని చెప్పారు. తనకు అంత జ్ఞానం వచ్చాక మాట్లాడతానని అన్నారు. పీవీ తన గ్రంధాలయం తీసుకుని ఏపీకి వద్దామనుకున్న సమయంలో ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. ఢిల్లీలో పీవీకి సరిగ్గా ఖనన కార్యక్రమం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీకి నివాళి అర్పించడానికి ఢిల్లీలో సమాధి లేదన్నారు. లక్షల మంది ముందుకు వచ్చి ఢిల్లీలో స్మృతి వనం ఏర్పాటు చేసేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వనవాసి, అక్షర సత్యామృతం, ఏది పాపం, నానీపాల్కే వూ ది పీపుల్ ఇలా ఎన్నో పుస్తకాలు తాను చదివిన వాటిలో ఉన్నాయని తెలిపారు. .ఇక నుంచి తన ట్విట్టర్‌లో అప్పుడప్పుడు పుస్తకాలపై పోస్ట్ పెడతానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఓజి ఓజి అంటూ అభిమానుల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఓజి అనే కన్నా శ్రీశ్రీ అంటే బాగుంటుందని పవన్ కల్యాణ్ చమత్కరించారు.శ్రీశ్రీ మహాప్రస్థానం, విశ్వానాథ సత్యనారాయణ , ఇతర కవులు ఎన్నో వేదనలతో రచనలు చేశారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి కృష్ణారావు రాసిన పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుఢ్య తరహాలో.. మెదడు ధారుఢ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు.తనకు నిలబడే ధైర్యాన్ని పుస్తకాలు ఇచ్చాయని ఉద్ఘాటించారు. తనకు ఐదో తరగతి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకున్నా అని చెప్పారు. మా అమ్మ , నాన్న వల్ల పుస్తక పఠనం అలవాటు అయ్యిందని గుర్తుచేశారు. కోటి రూపాయలు ఇస్తా కానీ, ఒక మంచి పుస్తకం ఇవ్వాలంటే ఎక్కువ సార్లు ఆలోచిస్తానని అన్నారు.తన జీవితంలో పుస్తక పఠనం లేకుంటే తాను ఏమయ్యేవాడినో అనిపిస్తుంద న్నారు. తాను కోరుకున్న జీవితం పుస్తకాల్లో కనిపించిందని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోండి. మీ భవిష్యత్తు కు ఒక ధైర్యం ఇస్తుంది. యువత పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. అధ్యాపకులకు అధికంగా జీతాలు ఉండాలి. సమాజాన్ని ప్రభావితం చేసే అధ్యాపకులకు గుర్తింపు ఉండాలి. చిరిగిన చొక్కా తొడుక్కోకానీ, ఒక మంచి పుస్తకం కొనుక్కో. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోండి. అభిమానులు అరవడం కాదు.. పుస్తకం చదవాలన్న నా పిలుపును ఆచరించాలి' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అమృతం కురిసిన రాత్రి పుస్తకం, నేను తొలిసారిగా కొన్నాను. కొత్త పుస్తకాల సువాసన .. మట్టి వాసన లాగా చాలా బాగుంటుంది.

మిగతా 2లో...

## ఏపీ కేబినెట్ సమావేశం

### కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర



అమరావతి, జనవరి 2 (ఆర్ఎన్ఎ):ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది.

మిగతా 2లో...

## బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేత

### సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,జనవరి2:** రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది.

## కోటిమంది టిడిపి కార్యకర్తలకు బీమా

### యునైటెడ్ ఇండియాతో టిడిపి ఒప్పందం




**అమరావతి,జనవరి2:** కోటి మంది తెదేపా కార్యకర్తల బీమాకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈమేరకు యునైటెడ్ ఇండియా కంపెనీతో పార్టీ తరఫున ఎంవోయూ చేశారు. జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్‌ను రూపొందించారు. ఉండవల్లిలోని నివాసంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా కార్యకర్తలకు ప్రమాద బీమా వర్తించనుంది. కోటి మంది కార్యకర్తల కోసం ఒకేసారి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31, 2025 వరకు కోటి మంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది.

## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

### నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

**డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక**

**అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక**

**అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు**





**న్యూఢిల్లీ,జనవరి2:** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు.

మిగతా 2లో...

**రైతు భరోసా కమిటీలతో**

## కాలయాపన

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెఎల్పినేత



**హైదరాబాద్,జనవరి2:** కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్న దెవరు?బ్జడెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశిం చింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆంను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**భారతీయ జనతా పార్టీకి**

## భారీ షాక్

### బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 2:** నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# ఖమ్మం రాష్ట్రస్థాయి సీఎం కప్

# అర్చరీ పోటీల్లో మానుకోట మార్క్

## విజేతలు వీరే..1)కె. లక్ష్మణ్ , బయ్యారం,2)సముద్రాల అఖిల్



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి జనవరి 2:** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు బుధవారం నాటికి ముగిశాయి.. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఎం కప్ ఆర్చరీ పోటీల్లో మానుకోట జిల్లా ఆర్చరీ క్రీడాకారులు మానుకోట సత్తా చాటారు. 33 జిల్లాల నుండి 100 మందికి పైగా ఆర్చరీ క్రీడాకారులు,(మెన్ విమెన్

,"ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవం అన్నాడు మహాకవి కవి రాయప్రోలు. అదే ఆలోచనా స్ఫూర్తితో.. మానుకోట క్రీడామ తల్లి వొడిలో పెరిగి క్రీడా ఉపాధ్యాయులుగా నిలిచిన పుట్ట శంకరయ్య ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాలనుండి అర్చరీ క్రీడా రంగానికి సేవ చేస్తున్నారు. ఎందరినో ఆదివాసీ విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ, క్రీడా కారులుగా తీర్చి దిద్దారు, వారి బంగారు భవిష్యత్తుకు రహదారి అయ్యారు, ఉద్యోగానికి రిటైర్డ్ మెంట్ ఉంటుంది కాని సంకల్పానికి ఉండదు అంటూ.. ఆచరణకు పదును పెట్టారు చంద్రునికో నూలు పోగు అన్నట్లు తాను ఎదిగిన మానుకోట మట్టికి నేను సహితం అంటున్నారు పుట్ట శంకరయ్య ఇతనికి తోడుగా అర్చరీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా సాదుల సారంగపాణి ప్రతినిధ్యం వహిస్తూ.మానుకోట ప్రాంత అర్చరీ క్రీడా కారులకు చేయూత అవుతున్నారు, శంకరయ్య ముఖా ముఖి లో భాగంగా ఆయన వివరాల ప్రకారం..""





)పాల్గొన్నరు. రాష్ట్రస్థాయి పోటీల్లో మానుకోట నుండి ఒకరు కాగా ఇంకొక క్రీడా కారుడు తొర్రూర్ డివిజన్ సోమారం గ్రామానికి చెందిన వారు విజేతలుగా నిలిచి గెలచి అసాధ్యాన్ని సుసాధ్యం చేసారు , ఇద్దరూ గోల్డ్ మెడల్స్ సాధించారు, 1)కె లక్ష్మణ్, ఇవెంట్ ఇండియన్ రౌండ్,బయ్యారం,ఇతను శంకరయ్య తో ప్రేరణ పొందగా..2)సముద్రాల నిఖిల్,ఇవెంట్ :రికర్వ్ మానుకోట జిల్లా సోమారం గ్రామ వాసి ఇతనికి కల్లెడ పర్వత అర్చరీ కోచ్ లు

సహకారం చేశారన్నారు సాదుల సారంగపాణి మరియు శంకరయ్య లు త్వరలో మానుకోట లో అర్చరీ క్రీడా కారులకు అసోసియేషన్ ను రూపకల్పన చేయబోతున్నారనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఖమ్మం జిల్లా ఆర్చరీ అధ్యక్షులు సాదుల సారంగపాణి



ఖమ్మం జిల్లా ఆర్చరీ కార్యదర్శి పుట్ట శంకరయ్య

# రైతుబంధు సాయంపై మీనమేషాలు

**నిజామాబాద్,జనవరి2:** సంక్రాంతి నుంచి రైతుభ రోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమే షాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం..ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది.

# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

సూర్యాపేట, జనవరి 2: పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్పహడ్ పీఎస్లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హోంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్స్టేషన్లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్ఫోర్స్లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడు తుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.

# ఏపీ కేబినెట్...

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుపిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, రామ్మోహన్, నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా అవార్డులు....

(మొదటిపేజీ తరువాయి)

ఒలింపిక్స్లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్టైమ్), సుచా సింగ్ (అ÷-లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్బాల్) ఉన్నారు.

# పుస్తక పఠనంతో నిలబడే...

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాల్లో ఇంత బలంగా నిలబడ్డానంటే పుస్తక పఠనం కారణం. కథల్లో ఉన్న భావాలు, కష్టం, నష్టంపై బాగా ఆలోచనలు చేసే వాడిని. విశ్వనాథ సత్యనారాయణ రచనలు 'ఆహా ఓహో' నన్ను ఆలోచింప చేసింది. గుర్రం జాషువా 'ఫిరదౌసి' నన్ను చాలా ఆకట్టుకుంది. ఎడ్వంచర్ అంటే 'బంగారం చేయడం ఎలా' అనే పురుషోత్తం పుస్తకం చదివా. గోపీచంద్ రచనలు సమాజంలో మంచి చెడులు తెలుపుతాయి' అని పవన్ కల్యాణ్ తెలిపారు. విద్యార్థులు తెలుగు వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. ఇంగ్లీషు నేర్చుకోండి, మాతృభాష ద్వారానే పట్టు సాధ్యం. ఇంగ్లీషు వల్లే అంతా జరిగిపోదు, ఉద్యోగాలు వచ్చేయవు. మనలో సృజనాత్మకత ఉండాలంటే మాతృభాషపై పట్టు ఉండాలని అన్నారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఒక ధిక్కార స్వరమని ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు తెలిపారు. తెలుగునాట కొద్ది మందికే అలా ఉంటుందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఉన్న సీఎం, పీఎం ఎంతోకాలం తర్వాత పీవీకి దక్కిందని చెప్పుకొచ్చారు. అలాంటి ధీరత్వం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్లోనే తాను చూశానని చెప్పారు. ఓడినా ...ప్రజలకోసం పవన్కల్యాణ్ ముందుకు నడిచారని గుర్తుచేశారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగాను ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఓడినవారు పవన్కల్యాణ్ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అలాంటి వారు చరిత్రలో నిలిచిపో తారని కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, 'ఈనాడు' సంపాదకులు ఎం.నాగేశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనా యుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక మహోత్సవం కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు తెలిపారు. ఈ ఏడాది 270 స్టాళ్లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

# ఫిలిప్పీన్స్కు బియ్యం ఎగుమతులు

**యాదాద్రి భువనగరి,జనవరి2:** మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్కు తరలిస్తారు. బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.

## సేవే పరమావధిగా పేద విద్యార్థులకు

# టీచర్స్ క్లబ్ సేవలు స్ఫూర్తి దాయకం

- విద్యార్థులు కాలం వృధా చేయకుండా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలి..
- జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి - తొర్రూరు మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య





**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 2:** సేవే పరమావధిగా ప్రభుత్వ విద్యార్థులకు స్టడీ మెటీరియల్లు వితరణ చేస్తున్న టీచర్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం అని జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి అన్నారు.. టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ గవర్నర్ డాక్టర్ కన్నా పరశురాములు జన్మదిన సంబురాలు జరిగాయి, పరుశురాములు కు శుభాకాంక్షలు తెలిపారు అనంతరంపదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. ఇలాంటి సేవలను ఉపయోగించుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు తొర్రూర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ జడ్పీహెచ్ఎస్ నరసింహులపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెళితే సురేష్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య క్లబ్బు ప్రతినిధులు చింతరామయ్య హంగర్ రిలీజ్ చైర్మన్ తోట రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# టీచర్స్ క్లబ్ చింతల సురేష్ ఆధ్వర్యంలో పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు జన్మదిన వేడుకలు

**తొలి సమయం తొర్రూరు జనవరి2**
ముఖ్యఅతిథి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి మరియు కన్నా పరశురాములు జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్ టీచర్స్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు జన్మదిన సందర్భంగా జడ్పిహెచ్ఎస్ నర్సింలపేట పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ పరమావధిగా ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు అవసరమైనటువంటి స్టడీ మెటీరియల్ సామాగ్రిని అందజేస్తున్న టీచర్స్ క్లబ్ సేవలను కొనియాడారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిబిరాలను నిర్వహించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు పదవ తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ఇప్పటికే టీచర్స్ లో ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో



స్టడీ మెటీరియల్ అందజేశామని ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పూర్వ జిల్లా గవర్నర్ పరుశురాములు జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం మాకు అత్యంత ఆనందమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తొర్రూర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు మంచి మార్కులు సాధించాలన్నారు జెడ్పిహెచ్ఎస్ నర్సింపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ టీచర్స్ లో ప్రధాన కార్యదర్శి సురేష్ కోశాధికారి ఎద్దు వెంకన్న పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య క్లబ్బు ప్రతినిధులు చింతరామయ్య చైర్మన్ తోట రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# తిరుమల శ్రీవారి ప్రసాదం

### ప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్ అందజేత



**తొలి సమయం దంతాలపల్లి జనవరి 2**
ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి శ్రీవారి ప్రసాదం అందజేసారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు, రామచంద్రనాయక్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు

# సదరం సర్టిఫికెట్స్ తనిఖీ

**అనకాపల్లి :**
జిల్లాలో సదరం సర్టిఫికెట్స్ తనిఖీకి షెడ్యూలు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందు తున్న వారి ధ్రువీకరణ పత్రాలను మొదటిదశలో పరిశీలించడం జరుగుతుందని, సదరం సర్టిఫికె ట్స్ ద్వారా అనేక మంది అనర్హులు పెన్షన్లు పొందు తున్నట్లుగా ఆరోపణలు నేపద్యంలో తనిఖీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతు న్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందా లను నియమిస్తామ న్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్ లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించుకో వలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జిల్లా అదికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణీ, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డా. పి. రవికుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి ఇతర అదికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు బెడ్ షీట్స్ వితరణ



**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 2:** టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డీ బోయిన శ్రీనివాస్ కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కలెక్టర్ ఆదేశాలు మేరకు హాస్టల్ విద్యార్థులకు ఆయన చెద్దర్లు బెడ్ షీట్స్ వితరణ చేశారు ఈ కార్యక్రమంలో టీ ఎన్జీవో నాయకులు పమ్మి నాగ బ్రహ్మచారి నాలుగవ తరగతి ఉద్యోసంఘ జిల్లా అధ్యక్షులు యాకూబ్ లు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైద్య ఆరోగ్య శాక అధికారులు



**తొలి సమయం, మహబూబాబాద్ కలెక్టరేట్ జనవరి2:** కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారి డాక్టర్ జి మురళీ ధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రావు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ సారంగం డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ రవి, సీసీ ఓబిలి శెట్టి రామకృష్ణ ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ తదితరులు పాల్గొని కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

### జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ జి మురళిధర్‌కు శాఖపర ఘనంగా న్యూ ఇయర్ శుభాకాంక్షలు



**తొలి సమయం, మహబూబాబాద్ కలెక్టరేట్,జనవరి 2:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి డాక్టర్ జి మురళీధర్ కు వైద్యశాఖ అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాకా కార్యాలయం లో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల రావు ఆధ్వర్యంలో నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రావణ్ రవి ఆఫీసు సూపరిండెంట్ మహమ్మద్ వలీయుద్దీన్ సీసీ ఓ బిలి శెట్టి రామకృష్ణ ఇంచార్జ్ డిపిహెచ్ ఎన్ఓ మంగమ్మ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తములు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### సిఎం కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడా కారులకు

## ట్రెసా 20,000 /-అందజేత



**తొలి సమయం, మహబూబాబాద్ కలెక్టరేట్ జనవరి2:** ఐడిఓసి లోని కలెక్టరేట్ చాంబర్ లో ట్రేసా యూనియన్ వారు మహబూబాబాద్ జిల్లా నుండి సీఎం కప్ కోసం ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు 20000 రూపాయలను కలక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు అంద జేశారు. క్రీడాకారులకు షూస్ మరియు ఇతర అవసరాల నిమిత్తం ఈ రూపాయలను ఇచ్చినట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ట్రెసా జనరల్ సెక్రెటరీ ఫెరోజ్ కలెక్టరేట్ సూపరిండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూతనిస్తాం

- మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత




**విశాఖ/అమరావతి:**
పర్యాటకాభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అందులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత కోరారు. గురువారం కేబినెట్ సందర్భంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్ లోని ఛాంబర్ కు వెళ్లి మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత చేనేత, జౌళి శాఖకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ కు వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన నేపథ్యంలో తదనుగుణంగా రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తోంది.. ఈ నేపథ్యంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి ముందుకు వెళ్లేందుకు సహకరించాలని మంత్రి సవిత కోరారు. ప్రధానంగా టూరిజం సర్క్యూట్ లలో భాగంగా సమీపంలోని హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక స్థానికంగా ఉండే హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కోరారు. తద్వారా నేతన్నలకు, హస్త కళాకారులకు అండగా నిలిచేందుకు ఉపకరిస్తుందన్నారు. అందుకు మంత్రి దుర్గేష్ సుముఖంగా స్పందించారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, ఐఏఎస్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఎండీ తదితరులు ఉన్నారు.

# అడ్డురోడ్డులో 110కిలోల గంజాయి పట్టివేత



**రాయవరం:**
మండలంలోని అడ్డురోడ్డులో నూటపది కిలోల గంజాయి పట్టుకున్నట్లు సర్కిల్ ఇన్స్ పెక్టర్ లొడ్డ రామకృష్ణ తెలిపారు. గురువారం ఉదయం తమకు రాబడిన పక్కా సమాచారం మేరకు అడ్డురోడ్డులోని శ్రీ వేంకటేశ్వర లాడ్జి వెనుక భాగం లేఅవుట్ లో అనుమానాస్పదంగా కారు ఉన్నట్లు గుర్తించామన్నారు. స్థానిక యస్ ఐ సెలవులో వున్నందున కోటఉరట్ల యస్ ఐ రమేష్ స్థానిక పోలీసు సిబ్బంది సహాయంతో కారు వద్దకు వెళ్ళి తనిఖీ నిర్వహించారన్నారు. కారులో 22 ప్యాకెట్ల గంజాయి, ఒక్కో ప్యాకెట్టు ఐదు కేజీల బరువుతో వున్నాయన్నారు. మొత్తం 110 కిలోల గంజాయితో పాటు ఇరువురు వ్యక్తులు, రెండు సెల్ ఫోన్లు, మూడు వందల రూపాయల నగదు, కారు పట్టుబడ్డాయన్నారు. కారు ఏపి 40 డి హెచ్ 3733 రిజిస్ట్రేషన్ తో వుండి, పట్టుబడిన వ్యక్తులు రాజస్థాన్ కు చెందిన వారు కావడంతో మరింత లోతుగా పరిశీలించగా, కారు నెంబరు రాజస్థాన్ రిజిస్ట్రేషన్ ఆర్ జె 30 సిబి 8575 గా నమోదయి ఉందన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రంలోని పొత్తంగి గ్రామంలో కొనుగోలు చేసి, రాజస్థాన్ తీసుకువెళుతుండగా నక్కపల్లి టోల్ గేట్ వద్ద తనిఖీలు చూసి వెనక్కి వచ్చి అడ్డురోడ్డు లాడ్జి వెనకాల పార్క్ చేయగా పట్టుబడిందన్నారు. రాష్ట్రప్రభుత్వం గంజాయి అణచివేతకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా యస్పీ తుహిన్ సిన్హా, డిఎస్పీ డి ఆర్ ఆర్ మోహన్ లు జిల్లా వ్యాప్తంగా పధ్నాలుగు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో గంజాయి రవాణాకు దాదాపు అడ్డుకట్ట పడిందన్నారు. వారి ఆదేశాలతో వాహన తనిఖీ ఎప్పటికప్పుడు చేపడుతుండడం సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.


# రేగ పుణ్యగిరి గిరిజన కష్టాలు



**శృంగవరపుకోట:**
శృంగవరపుకోట మండలం రేగపుణ్యగిరి కి రోడ్ సౌకర్యం లేక ఇప్పటికి కొండ పై నుండి 5 మీటర్లు నడిచి తమ అవసరాలు తీర్చు కుంటున్నారని ఎస్ కోట నియోజక వర్గ జనసేన నాయకుడు ఒబ్బిన సన్యాసి నాయుడు తెలిపారు. ఏస్.కోట నుండి సుమారు 5కిలోమీటర్ల కొండపైకి ప్రయాణించడానికి రోడ్డు లేక వాహనాలు వెళ్ళకపోవడముతో,కాలినడకన రేషన్ సరుకులు భుజాలపై మోసుకొని కొండ ఎక్కుతున్నారు. అలాగే రోగాలు వచ్చినపుడు గిరిజనులు దోలి కట్టి రోగులను మోసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో చనిపోవడం డెలివరీలు కావడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వము పీఎం జన్ మన్ పదకములో రోడ్డు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేయడము జరిగిందని తెలిపారు.

# జాయింట్ సర్వే వేగంగా పూర్తి చేయండి

## జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



**విశాఖ,పాడేరు**
అధికారులు, నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయం నుండి అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్, జియో, ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాల సమస్యలను అధికారులు సమన్వయంతో జాయింట్ సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా రు. పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో పనిచేయాలని బి. ఎన్. ఎన్. ఎల్ అధికారులకు సూచించారు. రహదారుల సమస్యలను డి ఎల్సలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కొయ్యూరు మండలంలో 6 సైట్ల సమస్యలు ఉన్నాయని, హుకుంపేట మండలం 1 ఉన్నాయని బి ఎన్ ఎన్ ఎల్ అధికారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. స్థల సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, తాహాశీల్దారులను ఆదేశించారు. జియో సెల్ టవర్ల నిర్మిణానికి ఇంకా 14 టవర్లకు అనుమతులు ఇవ్వాలని జియో అధికారులు కోరారు. వీటిలో 8 అనుమతులు ఫారెస్టు శాఖ నుండి రావాల్సి ఉందన్నారు. పెండింగ్ జాయింట్ సర్వేలు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అధికారులు సక్రమంగా సహకారం అందించకపోతే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. డేవిడ్. పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, జియో, ఎయిర్ టెల్, బి ఎన్ ఎన్ ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న 18 నెలల చిన్నారికి సహాయం

### జనసేన పార్టీ సంయుక్త టిడిఎస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**గాజువాక:**
జీవీఎంసీ 65వ వార్డు సంజీవగిరి కాలనీలో నివాసముంటున్న రాజు ప్రైవేట్ కంపెనీలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఒక పాప 18 నెలలు నిండిన ఒక బాబు ఉన్నాడు. ఆ బాబుకి క్యాన్సర్ వ్యాధి సోకడంతో కుటుంబ పోషణే భారంగా ఉన్న ఆ కుటుంబానికి బాబు ఆరోగ్య పరిస్థితి మరింత కుంగదీసింది. ఆ బాబు కుటుంబ పరిస్థితి తెలుసుకున్న 65వ వార్డు జనసేన పార్టీ యువ నాయకుడు ఢిల్లీ శ్వరరావు సనపల తోపాటు టీడీఎస్ సంస్థ సంయుక్తంగా ముందుకు వచ్చి 30,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి ఆ బాధిత కుటుంబానికి బాసటగా నిలిచింది. ఆ బాలుడు పరిస్థితి వారి కుటుంబ పరిస్థితి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి, జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి ఆరోగ్యశ్రీ ద్వారా ఆ చిన్నారికి వైద్య సేవలు అందేలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించాలని ఢిల్లీ సనపల తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.విష్ణు, కె.శేఖర్, పి.అప్పలరెడ్డి, బి.గోవింద్, యం.అనిల్, కె.కృష్ణ, బి.సంతోష్ కుమార్, ఎస్.గోపికృష్ణ ,కార్తీక్,ఏస్.శ్రీను, కె.గణేష్, ఎల్.మహేష్, కె.హరికృష్ణ,ఎస్.అనిల్,హరి,కిరణ్,నాగరాజు,జగదీష్,బుజ్జి, బి.గణేష్, కిషోర్, ప్రసాద్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**విశాఖ, అనకాపల్లి :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా అదికారులతో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అచ్చుతాపురం, నక్కపల్లిలలో శంఖుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో నిర్వహించే బహిరంగసభ నుండి వర్చువల్ గాని నిర్వహిస్తారని, ఇక్కడి ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తారని తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అచ్చుతాపురంలో అనకాపల్లి, రెవిన్యూడివిజినల్ అదికారి షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ లకు వర్చువల్ ఏర్పాట్లు బాద్యతలు అప్పగించారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అదికారులకు అప్పగించి, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని తెలిపారు.

### సప్పర్ల-దుర్గం గొల్లపల్లి రహదారి

# నిర్మాణం వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**వైజాగ్**
రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం జీకే వీధి మండలం సప్పర్ల, దార కొండ, చట్రాపల్లి తదితర గ్రామాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే పలు గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుందని దురద కథన పూర్తిచేసే ఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సప్తర్లలో గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి ఆయా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని గుర్తించిన కలెక్టర్ త్రాగునీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా చట్రాపల్లి సందర్శనలో గ్రామస్తులు మాట్లా డుతూ ఇప్పటికీ కొండ చరియలు పడతాయని భయంతో ఉన్నామని వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతంలో గృహాలు నిర్మించి అందజేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా చప్పర్ల ఆరోగ్య కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాఫీ పల్పింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో జీకే వీధి తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101